



# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 28 సెప్టెంబర్ 2025


## అరచేతిలో ప్రాణాలు.... 30 మందిని

# కాపాడిన అధికారుల బృందం

**భారీ వర్షాలతో పెద్ద చెరువు అలుగు ఉధృతం**

**చీకటిలో బిక్కుబిక్కుమంటూ గడిపిన రేయి**

**పడవలతో రెస్క్యూ చేసి హాస్టల్‌లో వసతి కల్పించిన అధికారులు**




**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ పెద్ద చెరువు తొగర్ పల్లి అలుగు క్రింద పక్కభాగంలో ఎస్టీ కుటుంబాలు 13 కుటుంబాలు దాదాపు 30%-%40 ఏళ్లుగా రేకుల ఇల్లు కట్టుకోనీ జీవనం సాగిస్తున్నాయి. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువు అలుగు ఉధృతంగా పారడంతో శుక్రవారం అర్ధరాత్రి వారి

మిగతా 2 లో..

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

# ప్రతి ఒక్కరికి స్ఫూర్తి



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా ఉద్యమ కారులని, స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని,ఆయనను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. శనివారం సంగారెడ్డి జడ్పీ సమావేశమందిరంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ-స్వతంత్ర

మిగతా 2 లో..

## కొండా లక్ష్మణ్ చరిత్రలో నిలిచిపోయారు



2 లో..

## వన దుర్గమ్మ చెంత మంజీర ఉగ్రరూపం



## తెలంగాణ కాలనీ ప్రభుత్వ భూమిలో

# హెచ్చరిక బోర్డు ఏర్పాటు

**నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన**

2 లో..







## పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సాంకేతిక

# నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ లు.**

**సంగారెడ్డి లో ఏటీసీ సెంటర్ను ప్రారంభించిన మంత్రి.**



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

రాష్ట్రంలో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ ఎ. రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో హైదరాబాద్ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమం సంగారెడ్డి ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏటిసీ కేంద్రం ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేకంగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని యువకుల్లో నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అన్ని జిల్లాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను

మిగతా 2 లో..

## ఏటిసి సెంటర్లను

# సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్**

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

జిల్లాలోని అర్హులైన విద్యార్థులు ఏటిసి సెంటర్లను సద్వినియోగం చేసుకుని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్



మిగతా 2 లో..

# పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



(మొదటి పేజీ తరువాయి..)

ప్రారంభిస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం సంగారెడ్డి లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఎస్పీ పరితోష్ పంకజ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు ... మన పిల్లలు పోటీ ప్రపంచంలో నిలబడాలంటే సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడం అత్యవసరమని ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక నైపుణ్యం ఉంటుందని దాన్ని గుర్తించి దిశా నిర్దేశ్యం చేస్తే భవిష్యత్తులో ఆ పిల్లలు ధైర్యంగా స్వయంకృషితో ఎదగగలరు అని మంత్రి అన్నారు. అందుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థులు, యువకుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నది అన్నారు.సంగారెడ్డి ఐటిఐ సుమారు పది ఎకరాల విస్తీర్ణంలో 1963లో ప్రారంభించబడిందన్నారు. 63 సంవత్సరాల చరిత్ర కలిగిన ఐటిఐగా సంగారెడ్డి ఐటిఐ గుర్తింపు పొందిందని అన్నారు. ఈ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందిన ఎంతోమంది బిహెచ్ఇఎల్, ఓడిఎఫ్, బీడీఎల్ లాంటి జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు పొందారన్నారు. ప్రస్తుతం ఐటిఐ తో ఉపాధి అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని ఐటిఐ తో పాటు ,ఇతర నైపుణ్యాలలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ పై శిక్షణ అందిస్తే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి అన్న ఉద్దేశంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. అందులో భాగంగా జిల్లాలో మూడు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.సంగారెడ్డి, పటాన్ చెరు, హత్నూర ఐటిఐ లలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో ఏటిసి కేంద్రం ఏర్పాటుకు సుమారు 40 కోట్ల రూపాయలను అధునాతన పరికరాలకు కొనుగోలు కోసం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సహాయకారంతో ప్రభుత్వం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా సాంకేతిక రంగంలో శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలన్నట్లు తెలిపారు రాబోయే రోజుల్లో ఈ కేంద్రాలు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను నేర్పి పోటీ ప్రపంచంలో విజయవంతంగా ఉపాధి పొందేందుకు సహాయపడతాయి అన్నారు. కేవలం అబ్బాయిలకే కాకుండా అమ్మాయిలకు కూడా స్ఫూర్తి స్ఫూర్తి పొందాలని అన్నారు.జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ి విద్యార్థులు ఈ సెంటర్ ద్వారా కొత్త టెక్నాలజీలను నేర్చుకొని భవిష్యత్తులో స్వయంకృషితో ధైర్యంగా ముందుకు వెళ్తారన్న విశ్వాసాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య వ్యక్తం చేశారు. ట్రైనింగ్ కేంద్రంలో ఫ్యూచర్ జాబ్స్‌కు కావాల్సిన కొత్త టెక్నాలజీలు , స్కిల్స్ పై శిక్షణ అందిస్తున్నారు. గతంలో అడ్మిషన్ల లో సీట్లు నింపడం కష్టమయ్యేది ,ఈసారి 172 సీట్లు ఓపెన్ చేసినందున 380 మంది కొత్త అడ్మిషన్స్ పూర్తి అయ్యాయి.ఇప్పుడు ఏటీసీ లో శిక్షణ పొందుతున్న ప్రతి విద్యార్థికి భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు . విద్యార్థులు కళాశాలకు 100% హాజరు కావడానికి కృషి చేయాలని, విద్యార్థులు తమ సందేహాలను ఉపాధ్యాయుల నుండి స్పష్టంగా తెలుసుకుని, సహజంగా ఆచరించాలని సూచించారు. మన జిల్లాలో 4 వేలకు కి పైగా ఇండస్ట్రీస్ ఉన్నందున, ఈ ట్రైనింగ్ ద్వారా విద్యార్థులు ఆ ఇండస్ట్రీస్‌లో ప్లేస్‌మెంట్స్ పొందే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.టీజీఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను అమలుచేస్తుందని తెలిపారు . ప్రభుత్వం వచ్చిన తర్వాత 35 వేల ఉద్యోగాలు కల్పించడం గర్వకారణమని ఆమె తెలిపారు.రాష్ట్రంలో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం గర్వించదగ్గ విషయం అని చెప్పారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, జహీరాబాద్ నిమ్స్‌లో స్థానికులకు ప్రత్యేక అవకాశం కల్పించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని టీజీఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , ఆత్మ కమిటీ చైర్మన్ రాంరెడ్డి , అదనపు లేబర్ కమిషనర్ గంగాధర్ , ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు .



## అరచేతిలో ప్రాణాలు.. 30 మందిని కాపాడిన అధికారుల బృందం

(మొదటి పేజీ తరువాయి..)

నివాస ప్రాంతం ముంపుకు గురైంది.కరెంటు లేక చీకటిలోనే బిక్కుబిక్కుమంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని గడపాల్సి వచ్చింది. చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు బయటకు రాలేక గుప్పుగుప్పుమని క్షణాలు గడిపారు. వైద్యం చేయించుకోవడానికీ అవకాశం లేక కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.ఈ విషయాన్ని స్థానిక పంచాయతీ కార్యదర్శి నరసమ్మ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి వెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, శనివారం ఉదయం నుంచి రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభమైంది. పడవ సహాయంతో కుటుంబాలను ఒక్కొక్కరిని సురక్షిత ప్రదేశానికి తరలించారు. అనంతరం వారిని గ్రామంలోని హాస్టల్ భవనంలో తాత్కాలిక వసతి కల్పించారు.స్వయంగా టి జి ఐ ఐ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారురక్షణ చర్యల్లో తాసిల్దార్ అశోక్, ఆర్ఐ రాజు రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, పంచాయతీ అధికారులు ముందుండి పర్యవేక్షించారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు అధికార యంత్రాంగం కృషి చేయడం స్థానిక ప్రజలు ప్రశంసించారు.

## కొండా లక్ష్మణ్ చరిత్రలో నిలిచిపోయారు
### జిల్లా కలెక్టర్

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

జిల్లా వెనకబడిన తరగతులు అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ జయంతి వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా కలెక్టర్ హైమావతి కలిసి పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సమాజానికి చేసిన సేవలు మరవరానివని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పెద్దమనిషిగా ముందుండి ఉద్యమానికి, ఉద్యమకారులకు ఎంతో తోడ్పాటు అందించారని అన్నారు. నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయులుగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణలోని మారుమూల ఆసిఫాబాద్ జిల్లాలో జన్మించి శ్వశక్తితో ఉన్నత విద్యనభ్యశించి అడ్వకేట్ గా ఎదిగారు. అనంతరం ప్రజాప్రతినిదిగా తెలంగాణా తొలి మరియు మలి దశ ఉద్యమాలలో చురుగ్గా పాల్గొని ఉద్యమానికి చేయుతనందించిన గొప్ప ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ అని ఆయన సేవలు మరువ లేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వన దుర్గమ్మ చెంత మంజీర ఉగ్రరూపం

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గమ్మ చెంత గంగమ్మ ఉగ్రరూపం దాల్చింది. గత కొన్ని రోజులుగా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం జలదిగ్బంధంలోనే ఉన్న సంగతి తెలిసిందే. సింగూరు నుంచి దిగువకు నీటిని వదలడంతో పాటు ఎగువన భారీ వర్షాలు కురవడంతో మంజీరా లో నీటి ప్రవాహం ఉదృతంగా పెరిగింది. దీంతో వన దుర్గమ్మ ఆలయం ముందున్న ఏడు పాయల్లో ఒకటైన నదీ పాయ ఉధృతంగా ప్రవహించడంతో ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. మధ్యలో కొంతమేర ప్రవాహం తగ్గినా మళ్లీ వర్షాలు కురవడంతో నీటి ప్రవాహం పెరిగింది. కనీవిని ఎరుగని రీతిలో వరద ఉధృతి అమ్మవారి ఆలయాన్ని చుట్టుముట్టింది. ఏడుపాయల్లో గల మొదటి వంతెనను తాత్కాలికంగా పాపన్నపేట పోలీసులు మూసి వేశారు

**మెదక్ కు స్తంభించిన రాకపోకలు**

మంజీర లో నీటి ప్రవాహం ఉదృతంగా పెరగడంతో ఎల్లాపూర్ బ్రిడ్జ్ పైనుంచి నీరు ప్రవహిస్తుంది. దీంతో మెదక్ వైపు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మెదక్ కు వాహనదారులు వెళ్ళకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## ఏటిసి సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

అన్నారు. శనివారం మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ లో నూతనంగా ప్రవేశపెట్టిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక యంత్రాలు, డిజిటల్ నైపుణ్యాలు,ఇండస్ట్రీయల్ టెక్నాలజిని, ఆటోమేషన్ ఎలక్ట్రానిక్స్ వంటి రాంగాల్లో ప్రతిభకనబరిచేందుకు ఈ సెంటర్లు ఉపయోగపడతాయన్నారు. గ్రామీణా ప్రాంతాల్లో విద్యార్థులు పదవ తరగతి పూర్తి అయ్యాక ఈ సెంటర్లలో అడ్మిషన్ పొంది అందిస్తున్న కోర్సులను చదివి మంచి కంపనీల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ రామానుజ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రతి ఒక్కరికి స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి..)

సమర యోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తన ఆస్తులు దానం చేసిన త్యాగశీలి అని చెప్పారు. ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు, బడగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలను అధికారికంగా జరపడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జడ్పీ సీఈఓ జానకి రెడ్డి , ప్రజా ప్రతినిధులు ,జిల్లా పరిషత్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## తెలంగాణ కాలనీ ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

**జిన్నారం మేజర్ న్యూస్:**


26 Sep 2025 - Page 2

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి..)

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అలీనగర్ గ్రామం తెలంగాణ కాలనీ సర్వే సంఖ్య 27లో అక్రమ కట్టడాల పై వచ్చిన ఫిర్యాదుల మేరకు రెవెన్యూ యంత్రాంగం కొరడా ఝుళిపించారు. గురువారం జిన్నారం తహసీల్దార్ దేవదాస్ ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ అక్రమంగా నిర్మించిన బేస్మెంట్లను జెసిబి తో కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూములను అక్రమించాలని ప్రయత్నిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే పలుమార్లు కూల్చివేతలు జరిపిన మళ్లీ అక్రమార్కులు నిర్మాణాలు చేపడుతున్నారని ఈ వ్యవహారంపై కఠినంగా వ్యవహరించాలని స్థానికులు అధికారులు కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలం సూచిక బోర్డును స్థానికంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అలీనగర్ సర్వే సంఖ్య 27 తెలంగాణ కాలనీలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వ భూమిలో రెవెన్యూ యంత్రాంగం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.ఈ నెల 26వ తేదీన నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన అక్రమ నిర్మాణాలకు కూల్చివేత కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. శనివారం జిన్నారం తాసిల్దార్ దేవదాస్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ ఈ మేరకు ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా ఆదేశాలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదన్నారు. కాగా రెవెన్యూ అధికారులు బోర్డు ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారుల చొరవ ప్రశంసనీయమన్నారు

## ప్రమాదకరంగా మారిన చెట్ల తొలగింపు.

**మద్దూరు/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని వంగపల్లి రేబర్తి గ్రామాల మధ్య రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగి ప్రమాదకరంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారాయి. శనివారం వంగపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గంగి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ స్పందించి ప్రమాదాల నివారణకు తన సొంత ఖర్చులతో రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా మారిన చెట్ల పొదలను తొలగించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్ల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని దీనితో ఆర్టీసీ బస్సు సేవలను నిలిపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చెట్ల పొదలను జెసిబి సాయంతో తొలగించడం జరిగిందన్నారు. ప్రమాదకర చెట్లపదలను తొలగించిన మాజీ సర్పంచ్ ను గ్రామస్తులు అభినందించారు.

## పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**



స్వాతంత్ర్య సమరయోధుడు, నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ అగ్ర నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని శనివారం రోజున జిల్లా కేంద్రం లోని స్టేట్ సుడాపార్క్ వేములవాడ కమాన్ సిరిసిల్ల రోడ్ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ హైమావతి పూలమాలవేసి నివాళులు అర్పించారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్స్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మణ్ బాపూజీ సేవలను కొనియాడిన అడిషనల్ డీసీపీ

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.......**

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శనివారం రోజున కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన బాపూజీ అని చెప్పారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ తొలి ఉద్యమకారుడని అన్నారు. దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హకుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ మొగిలి, సూపరిండెంట్లు ఫయాజుద్దీన్, వెంకటేశ్వరరావు, ఎస్బి ఎస్ఐలు మహేష్, బాలకృష్ణ, ఎస్బి ఎఎస్ఐ పద్మారావు, తో పాటు కార్యాలయ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## పోలీస్ కమీషనర్....... అనురాధ



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

వాతావరణ శాఖ ప్రకటన ప్రకారం జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమీషనర్ అనురాధ శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని అన్నారు .జిల్లాలో కూడవెల్లి, మోయ తుమ్మెద వాగు శనిగరం చెరువు, కోమటి చెరువు, గజ్వేల్ పాండవుల, కూడావెల్లి వాగు వెళ్లే దారి వెంట ఉన్న గ్రామాలు, ప్రజ్ఞాపూర్ ఊర చెరువు, నిండి రోడ్డుపై ప్రవహిస్తున్నందున రోడ్డుపై వెళ్లే వాహనదారులను ప్రజలను అప్రమత్తం చేయాలని పోలీసులకు సూచించారు. సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయంతో కలిసి పనిచేయాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతతో రోడ్లు తెగిపోయిన, ఉదృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని చెప్పారు. రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు, చెట్లు చెట్ల కొమ్మలు, కట్టెలు, లేదా స్టాపర్స్ పెట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు .ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలతో మరియు ప్రజాప్రతినిధుల తో ఫోన్లో మాట్లాడి పరిస్థితి తెలుసుకుని తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పట్టణాలలో గ్రామాలలో మట్టితో కట్టిన పురాతన ఇండ్ల గురించి సమాచారం తెలుసుకుని, ఇండ్లు కూలే ప్రమాదంలో ఉంటే సంబంధిత అధికారుల సహకారంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాగులు చెరువులు కుంటలు వర్షపు నీటితో నిండిన క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను కుటుంబ సభ్యులను వాగులు చెరువులు కుంటలను తిలకించేందుకు ఎవరు వెళ్లవద్దని అన్నారు. నిర్విరామంగా కురిసే వర్షాల కారణంగా విద్యుత్ స్థంబాలకు ఎర్థింగ్ ద్వారా విధ్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం వున్నందున జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా జాగ్రత్తగా వుండాలని, అలాగే విధ్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని లేదా వరత ఉధృతి ఎక్కువ ఉన్న ప్రదేశాలలో ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్తగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 8712667100 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.

## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని కలిసిన రేషన్ డీలర్లు



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ని కలిసిన వినతి పత్రం అందజేశా రు. అనంతరం వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్ల సంఘం నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షులు వంగరీ నాగరాజు. డీలర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. గత 6 నెలలలు గా పెండింగ్ లో ఉన్న కమిషన్ డబ్బులు బతుకమ్మ దసరా పండుగ వరకు వచ్చేల ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన డీలర్లు కి 5000/- కనీస గౌరవ వేతనం క్వింటాల్ కి 300/- కమిషన్ విడుదల చేయలని పలు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారీ జూలూరి నాగభూషణం జిల్లా కార్యవర్గం నియోజకవర్గం లోని మండల అధ్యక్షులు దుబ్బాక మండలం అధ్యక్షులు లక్ష్మ రెడ్డి అక్బర్ భూంపల్లి మండల నారాయణ రెడ్డి మిర్ దొడ్డి మండల అధ్యక్షులు అలిమెల్లి నరేష్ డీలర్లు నాగేష్,కుమార్,నర్సింలు వినయ్ తదితరులు పాల్గోన్నారు.

## లచ్చపేట గ్రామనికి చెందిన అంబ్యద సిద్ధి రామయ్యను పరామర్శించిన దుబ్బాక శాసనసభ్యులు



**దుబ్బాక మేజర్ న్యూస్:**

లచ్చపేట గ్రామనికి చెందిన అంబ్యద నాగరాజు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా అతని సోదరుడు సిద్ధిరామయ్యను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. చైర్మన్ బక్కి వెంకటయ్య. శనివారం రోజున పరామర్శించారు. అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. దుబ్బాక మహమ్మద్ చాంద్ పాషా తండ్రి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి స్వగృహంలో వారిని రామర్శించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,చైర్మన్ బక్కి వెంకటయ్య ల తోపాటు దుబ్బాక బి అర్ ఎస్ నాయకులు గన్నే భూమిరెడ్డి. రొట్టె రాజమౌళి తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చైర్మన్లు డైరెక్టర్లు తాజా మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి ప్రారంభం

## అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన.ఎమ్మెల్యే



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలోని ఆల్విన్ కాలనీ, సీతారామపురం కాలనీ, శాంతినగర్ కాలనీ, గౌతమ్ నగర్ కాలనీ, కృషి డిఫెన్స్ కాలనీలలో మూడు కోట్ల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, బిటి రోడ్, వరద నీటి కాలువల నిర్మాణానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా పెరుగుతున్నటువంటి జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. మూడు కోట్ల వ్యాయంతో,అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రాంత ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు ప్రారంభం. సీసీరోడ్లు, బీటీ రోడ్డు ఇతర సదుపాయాల అభివృద్ధికి ఆయన కేటాయింపు చేశారు. ప్రజా సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా ప్రణాళికలు రూపొందించారు.ఆధునిక సౌకర్యాలతో కాలనీలు రూపుదిద్దుకోనున్నాయి, ప్రాంత అభివృద్ధి వేగవంతం చేయడానికి భారీ నిధులు వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో సైదాపూర్ రోడ్డు తెగిపోవడంతో

# రాకపోకలు నిలిచిపోయాయి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని సైదాపూర్ గ్రామం చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్డు భారీ వర్షాల కారణంగా తెగిపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారి పూర్తిగా దెబ్బతింది. దీంతో ఆ మార్గం ఆధారంగా ప్రయాణించే గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ ఘటనపై ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామా గౌడ్ స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు సమాచారం అందించారు. శనివారం ఉదయం ఎమ్మెల్యే ప్రభాకర్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డును అత్యవసరంగా మరమ్మత్తు చేసి ప్రజలకు రాకపోకలు అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.భారీ వర్షాల కారణంగా రైతుల పంటలు నీటమునిగిపోయి నష్టపోయినందున నష్టపరిహారం అంచనా వేసి రైతులకు సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు మాజీ సర్పంచ్ రామా గౌడ్ మాట్లాడుతూ రోడ్డు తెగిపోవడంతో ఆయకట్టు కింద ఉన్న సుమారు లిలి400 ఎకరాల పంటలు మునిగిపోయాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని" విజ్ఞప్తి చేశారు.



## ఎనిమిది ఎకరాల పత్తి నీట మునిగిపోయి రైతు కన్నీరు

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండలం చెర్ల గోపులారం గ్రామానికి చెందిన యువరైతు బాలరాజ్ గౌడ్ జీవనాధారం పూర్తిగా వర్షాలకే బలి అయ్యింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా ఆయన సాగు చేసిన ఎనిమిది ఎకరాల పత్తి పంట మొత్తం నీట మునిగిపోయింది. ఇందులో నాలుగు ఎకరాలు కౌలుకు సాగు చేసిన భూమి కావడంతో అప్పుల బరువుతో రైతు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు.లక్షల రూపాయలు అప్పు చేసి కష్టపడి పండించిన పంట కళ్లముందే నాశనం కావడంతో బాలరాజ్ గౌడ్ కన్నీరు మున్నీరైయ్యాడు. పంట రాబడి చూసి కుటుంబాన్ని పోషించాలన్న ఆశ ఒక్కసారిగా మాయమైపోయింది.ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు తన పొలాన్ని తక్షణమే పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించాలంటూ బాలరాజ్ గౌడ్ విన్నవిస్తున్నాడు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి నుండి 60 వేల రూపాయల చెక్కును లబ్ధిదారుడు దొడ్ల నాగేష్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సదాశివపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని బడుగు బలహీన వర్గాలకు ఆసరాగా ఉంటుందని ఆయన కొనియాడారు ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన సీఎం సహాయనిధి లబ్ధిదారులకు ప్రతి ఒక్క పేదింటికి అందేలా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు గుండు రవి, పట్లూరి నాగరాజ్ గౌడ్, రాయపాడు రమేష్, జి టి ఆర్ డెవలపర్స్ గారెలు తుల్జారాం, గ్రాడ్యుయేట్ అధ్యక్షుడు దొడ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.**



బతుకమ్మ పండుగను పురస్కరించుకుని శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ , వ్యవసాయ శాఖ ,ఉద్యానవన శాఖ , పట్టణాభివృద్ధి సంస్థ ,మత్య శాఖ ల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ ,మాధురి , డి ఏ ఓ శివప్రసాద్ , ఈ డి ఎస్సీ కార్పోరేషన్ రామాచారి , అదనపు డి ఆర్ డి ఓ సూర్యారావు , తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఈ ఉత్సవాల్లో వివిధ శాఖల జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# మండలంలో భారీ వర్షం

## పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు నీట మునిగిన పంటలు



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం లో ఆయా గ్రామాల్లో గత రెండు రోజులుగా భారీ వర్షం కురిసింది. దీంతో వాగుల్లో వరదనీరు పచ్చి చేరింది. ఇందులో బాగానే మండలంలోని డప్పూర్ నుంచి వడ్డీ గ్రామాల మధ్యలో ఉన్న చెరువులోకి వరద నీరు రావడంతో రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. అలాగే పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు, గ్రామ సమీపంలో గల వారి పొలాలకు వెళ్లే రైతులకు సైతం ఇబ్బందులు తప్పలేదు. అదే విధంగా మండల కేంద్రమైన న్యాల్కల్ కు ఆసుపత్రికి, ఎమ్మార్వో కార్యాలయం, బ్యాంకులకు కూడా ఈ రోడ్డు గుండానే వెళ్లాల్సి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడక తప్పడం లేదు. కాగా వరద నీటితో ఆయా పంటలు నీటిమునిగాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అధికారులు స్పందించి ప్రజలు వరద నీటితో ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని వడ్డీ గ్రామానికి చెందిన ఓంకార్ శివరాజ్, నర్సప్ప, గుండప్ప, బసవరాజ్ , సంగప్ప తదితరులు కోరుతున్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా కొండాపూర్



## నిర్మల జగ్గారెడ్డి

**కొండాపూర్, మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలకు కొండాపూర్ మండల కేంద్రం కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. శనివారం కొండాపూర్ లో 36 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 12 హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో మండల కేంద్రమైన కొండాపూర్ అభివృద్ధి దిశగా పెద్దగా నడవలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కొండాపూర్‌కు ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.

"గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, ప్రభుత్వ భవనాలు అన్నీ పూర్తి చేశాం. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పైలట్ ప్రాజెక్టును కొండాపూర్‌లోనే ప్రారంభించడం గర్వకారణం" అని పేర్కొన్నారు.మండలంలోని అన్ని గ్రామాలను సమగ్ర అభివృద్ధి చేస్తామని హామీ ఇస్తూ, ప్రజల సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని నిర్మల జగ్గారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో వేణుగోపాల్, ఎంపీఓ శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, జనరల్ సెక్రటరీ నర్సింలు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువత ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడం అభినందనీయం

## యువజన నాయకుడు వి .ప్రవీణ్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**



యువత స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడం అభినందనీయమని బొల్లారం మున్సిపల్ యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి అన్నారు. శనివారం నిర్వాహకులు పరమేష్ ఏర్పాటు చేసుకున్న సెలూన్ షాపును ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వశక్తితో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడం నిజంగా అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా నిర్వాకుడు పరమేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. పరమేష్ ఒక్కడి ఆలోచన నలుగురికి ఉపాధినిస్తుందని ప్రశంసించారు. ఈ సందర్భంగా పరమేష్ ప్రవీణ్ రెడ్డి'ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అరిఫ్, సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుక

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన రాయికోడ్ లో తహశీల్దార్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుక సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల తహశీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ని పురస్కరించుకుని శనివారం నాడు నాయబ్ తహశీల్దార్ పి.నరేష్,ఆర్ఐ శ్రీకాంత్ మరియు కార్యాలయ సిబ్బంది ఆ మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి,పూజాకార్యక్రమం నిర్వహించి నివాళులు అర్పించారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన, టిజిబి ,మేనేజర్ రవీందర్.

**వట్టుపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ జనార్ధన్ స్థానాచలనము జరిగినది. నూతనంగా రవీందర్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించినారు .మేనేజర్ రవీందర్ మాట్లాడుతూ! బ్యాంకు సిబ్బందితో, బ్యాంకు ఖాతాదారులతో ,సమన్వయంగా నడుచుకుంటామన్నారు. ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. బ్యాంకుకు మంచి పేరు తెస్తామన్నారు.

## దుర్గామాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈర్ల రాజు ముదిరాజ్

**అమీన్ మేజర్ న్యూస్**




అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాలను శనివారం బిజెపి మండల అధ్యక్షులు రాజు ముదిరాజ్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేవి నవరాత్రుల సందర్భంగా శనివారం మున్సిపల్ పట్టణ పరిధిలో ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత మండపాలను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు,పటాన్ చేరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దుర్గామాతను వేడుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లలితదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన ముమ్మదేవి అమ్మవారు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



దేవి నవరాత్రులలో భాగంగా సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్ లోని ముమ్మదేవి అమ్మవారు శనివారం శ్రీ లలితదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు,ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేటలో స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆవిష్కరించారు. సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్ కుమార్ మరియు పద్మశాలి సేవా సమాజం అధ్యక్షులు మేకల జనార్దన్ ఆధ్వర్యంలో జరిగిన ఆవిష్కరణలో పద్మశాలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించడం తమ అదృష్టమని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మరియు శివరాజ్ పాటిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్,చింతా గోపాల్,చింతా సాయినాథ్,సీతా వైద్యం కిషోర్, మురళి,గుండు సత్యనారాయణ, కొప్పెరి కిషన్, సోమా చంద్రశేఖర్ మరియు పద్మశాలి కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకుచదువుతోనే సంస్కారం...




**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

ప్రస్తుత తరుణంలో విద్యార్థులకు చదువుతోనే సంస్కారమని ఉజ్వల కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ప్రెషర్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులకు విద్యతోనే విలువలు పెరుగుతాయని కష్టపడి ఇష్టపడి చదివి ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించాలన్నారు. సమాజంలో సెల్ఫోన్ భూతానికి అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని వృధా చేసుకుంటున్నారని. సెల్ఫోన్ అవసరం ఉన్నప్పుడే వాడాలని. చాటింగులు. ఇంస్టాగ్రాములు. సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అదే విధంగా విద్యార్థులు చెడు వ్యసనాలైన గుట్కా సిగరెట్. మద్యపానం. డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడొద్దు అన్నారు. అదేవిధంగా విద్యార్థుల పైన ర్యాగింగ్ చేయొద్దన్నారు. తమ విలువైన కాలాన్ని చదువుపై దృష్టి పెట్టి కష్టపడి చదివినట్లయితే మీ తల్లిదండ్రులు చదువులు నేర్పిన కళాశాల అధ్యాపకులకు గుర్తింపు వస్తుందన్నారు. ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించే దిశగా లక్ష్యాన్ని పెట్టుకోవాలన్నారు. చదువుతోనే మీ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. అనంతరం మంచు మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు అతిథుల చేతుల మీదగా మెమొంటోతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. పార్టీలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు. డీజే ఆటపాటల ద్వారా పార్టీని ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి .డైరెక్టర్స్ రఘు వర్ధన్ రెడ్డి. అధ్యాపకులు సునీత. ప్రియాంక. వరలక్ష్మి. జీవిత. స్వాతి. లావణ్య. గంగయ్య. నరేష్. సమీర్. నవాబ్. సంగమేశ్వర్ రెడ్డి. మరియు పూర్వ విద్యార్థులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పింఛన్ల డబ్బుల కోసం తిప్పలు పడుతున్న బాధితులు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వం నెల నెలకు వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు,అంగవైకల్యం కలవారికి వారిఆసరా కొరకు అందిస్తున్న పింఛన్ల డబ్బులు తీసుకోవడంలో బాధితులు పడుతున్న తిప్పలు అన్ని ఇన్ని కావు ఒకరికి వేలిముద్రలు రాకపోతే ఇంకొకరికి,కళ్లు, ముఖ చిత్రాలు రాక ఆ డబ్బులను అందుకోక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు,ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు పెన్షన్ డబ్బులు సులువుగా ఇచ్చే విధంగా చూడాలని కోరారు.

# ఆర్ఎస్ఎస్ నేటితో వందేళ్లు దేశవ్యాప్తంగా సంబరాలు






**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రాష్ట్రీయ సంఘసేవ సంఘం ఆర్ఎస్ఎస్ ఏర్పాటు చేసి నేటికీ వందేళ్లయింది డాక్టర్ కేశవ్ బలరాం హెడే వర్ 1925 సెప్టెంబర్ 27 తారీఖున విజయదశమి రోజు 17 మందితో కలిసి ఈ సంస్థను స్థాపించారు హిందువుల ఐక్యత క్రమశిక్షణ వ్యక్తిత్వ నిర్మాణం లక్ష్యంగా ఏర్పడింది ఆర్ఎస్ఎస్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 83 వేల శాఖలో లక్షలాదిమంది వాలంటీర్లతో విస్తరించింది అందులో భాగంగా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని అంకుర్ విల్లాస్ లో ఆర్ఎస్ఎస్ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లికార్జున్ అనూజ్ గారు పాల్గొన్నారు ఈ యొక్క ఆర్ఎస్ఎస్ సంచాలన కార్యక్రమంలో మల్లేపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా స్వయం సేవకులుగా పాల్గొన్నారు ప్రేమ్ సాగర్ రావు విష్ణువర్ధన్ రెడ్డి శ్రీశైలం శ్రీధర్ డాక్టర్ ప్రణీత్ డాక్టర్ రాజశేఖర్ డాక్టర్ రామచంద్ర రమేష్ చంద్రమౌళి ప్రభాకర్ రెడ్డి విమలేష్ రెడ్డి రాజగోపాల్ నాయుడు అశోక్ సత్య కపిల్ ఆనంద్ ఆనంద్ రెడ్డి అభిలాష్ రెడ్డి మణికంఠ ప్రేమ్లాల్ సంజయ్ బాలకృష్ణ సుందర్ రూపేష్ అరుణ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు

# వరదల నుంచి కాలనీ ప్రజలకు శాశ్వత భరోసా...

**ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది...**

**ఇప్పటికే కాలనీవాసులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ...**

**నీలం మధు ముదిరాజ్...**





**పటాన్ చేరు మేజర్ న్యూస్**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా చిట్కుల్ గ్రామంలో నూతనంగా వెలసిన కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరద నీటితో ముంపుకు గురవుతున్న పలు కాలనీలలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్, శనివారం ముంపు ప్రాంతాల కాలనీలలో పర్యటించి శాశ్వత పరిష్కారం చూపుతామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. త్వరలోనే ప్రతిపాదన సమస్య పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముంపు కాలనీలలో పర్యటించి వరదనీటి సమస్యను తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే పరమవదిగా పనిచేస్తుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో కలిసి ఈ కాలనీల వరద సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వర్షపు నీరు సులభంగా పోయేలా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ను ఏర్పాటు చేస్తూ, ఇప్పటికే పనులు మొదలు పెడుతున్నామని ఆయన అన్నారు. ముంపుకు గురయ్యే కాలనీల ప్రజలు ఇబ్బందులు పడవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీల ప్రజలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణంలోని కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బాపూజీ జయంతి వేడుకలు, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వతంత్ర సమరయోధుడు నిర్భయ పోరాట యోధుడైన కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు పటాన్చెరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు, తెలంగాణ విమోచన సమరంలో ఆయన త్యాగాలు సేవలను గుర్తు చేయడం జరిగింది. విద్యార్థులకు యువతకు బాపూజీ ఆలోచనలు స్ఫూర్తిని చేరువ చేయడం చాలా సంతోషకరం అని ఆయన అన్నారు. గిరిజనుల వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని మరువలేమని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం బాపూజీ పోరాటం చిరస్మరణీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్టు కుమార్ యాదవ్, అశోక్ సీనయ్య వెంకటేష్ పద్మశాలి సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను అందజేసిన గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి



**గజ్వేల్ మేజర్ న్యూస్**

ఈరోజు గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు క ల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి సహాయకారంతో మంజూరైన 62 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి అందజేసిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ వంటేరు ప్రతాప్ రెడ్డి గారు ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆరోగ్య సమస్య లతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కోసం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా వారికి ఈరోజు 62 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది

గతంలోని కెసిఆర్ ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను గరిష్ట మొత్తంలో మంజూరు చేయడం జరిగింది అన్నారు కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులలో కోతలను విధిస్తూ తక్కువగా డబ్బులను మంజూరు చేయడం దారుణంగా ఉందన్నారు కాంగ్రెస్ అంటేనే కోతల ప్రభుత్వం అన్నారుపేద ప్రజల పట్ల ఆలోచించి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను పెంచాలని వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సహకారంతో ప్రతి 15 రోజులకు ఒకసారి దాదాపు 50 నుండి 60 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే సేవలకు నిలయమన్నారు గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే ప్రజలకు ఒక భరోసా నమ్మకమన్నారు గతంలోని కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అవినీతి లేకుండా ప్రతి గడపకు అవినీతి లేకున్నా సంక్షేమ ఫలాలను అందించిన ఘనత కెసిఆర్ ది అన్నారుగతంలోని కేసీఆర్ ప్రభుత్వం హయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా 24 గంటలు వచ్చేది కరెంటు కెసిఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు వృద్ధులకు ఒంటరి మహిళలకు వితంతువులకు ఆసరా పెన్షన్లు వికలాంగులకు పెన్షన్లు సకాలంలో రైతుబంధు సొమ్మును జమ చేయడం రైతుల పండించిన ధాన్యాలకు గిట్టుబాటు ధరలను కల్పించడం రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను ఎరువులను సరఫరా చేయడం లాంటి అనేక రకాల సంక్షేమ ఫలాలను భారతదేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేసిఆర్ ప్రభుత్వం అందించిందన్నారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో 1100కు పైగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు హాస్టల్ వసతులను కల్పించి కార్పొరేట్ స్థాయి మాదిరిగా గురుకుల పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యను అందించిన ఘనత కేసిఆర్ ది అన్నారు అంతేకాకుండా గత కేసీఆర్ ప్రభుత్వం గ్రామాలు పరిశుభ్ర గ్రామాలుగా మారాయని కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలలో అపరిశుభ్రత పెరిగిపోవడం వలన డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాలు ప్రబలి ప్రజలు చనిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు కెసిఆర్ హయాంలో ప్రతి గ్రామానికి డంపింగ్ యార్డ్ నిర్మాణం గ్రేవీ యార్డు నిర్మాణం తడి చెత్త పొడి చెత్త సేకరణకు ట్రాక్టర్లు ఇవ్వడంతో పాటు గ్రామాలలో ఎక్కడ కూడా చెత్త లేకుండా చెత్త రహిత గ్రామాలుగా పరిశుభ్ర గ్రామాలుగా ఆరోగ్య గ్రామాలుగా మార్చిన ఘనత కేసిఆర్ ది అన్నారు

కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తూ పూటకో మాట మాట్లాడటం కమిషన్ నోటీసుల పేరిటం కాలేశ్వరం పేరిట ఇచ్చిన హామీలను అమలు చేయడం పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేయాలని ప్రజలను కోరారు కేంద్రంలోని నరేంద్ర మోడీ విధానాల వలన బంగారం ఒక లక్ష 18 వేల రూపాయలు అయిందన్నారు లీటర్ పెట్రోల్ 120 రూపాయలు డీజిల్ 110 అయిందన్నారు జీఎస్టీ రూపంలో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు పేద ప్రజల సొమ్మును వసూలు చేసి కార్పొరేట్ కంపెనీల బడా బాబులకు కొమ్ము కాసింది అన్నారు మేక్ ఇన్ ఇండియా అంటే చైనా నుండి యూరియాను దిగుమతి చేసుకోవడం, మలేషియా నుండి ఆయిల్ దిగుమతి చేసుకోవడం, రష్యా జపాన్ నుండి నుండి సామాగ్రిని దిగుమతి చేసుకోవడమేనా అని ప్రశ్నించారు కాంగ్రెస్ బిజెపి రెండు ఒక్కటై తెలంగాణ రాష్ట్ర ప్రజల సొమ్మును దోచుకుంటూ ఆంధ్రా నాయకులకు వత్తాసు పలుకుతూ ఢిల్లీకి మూటలు మోస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధినీ సంక్షేమాన్నిగాలికి వదిలేశారని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి తెచ్చింది ఇచ్చింది గుండు సున్నా 0 అని తెలిపారుస్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపి నాయకులు డిపాజిట్లను గల్లంతు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, మరికంటి కనకయ్య, అత్తిలి శ్రీనివాస్, మామిడి శ్రీధర్, ఇటిక్యాల సర్పంచ్ చంద్రశేఖర్, పిఎసిఎస్ చైర్మన్ జేజేల వెంకటేష్ గౌడ్, జగదేపూర్ పిఎసిఎస్ చైర్మన్ హోలిడే ఇంద్రసేనారెడ్డి, నాయకులు భూపాల్ రెడ్డి, ల్యాబ్ రమేష్ అహ్మద్, కిరణ్ గౌడ్, ప్రవీణ్, మధుసూదన్ రెడ్డి, రాజు, అబ్దుల్, నంద్యా, నరేష్, ఉదయ్ తదితరులున్నారు

# యువతకు భవిష్యత్తు ఏటిసి హే....

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**




విద్యార్థులు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని జిల్లా కలెక్టర్ కే.హైమావతి అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను శనివారం జిల్లా కలెక్టర్ కే హైమావతి ప్రారంభోత్సవం చేశారు. అంతకుముందు హైదరాబాదులోని మల్లెపల్లి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 65 అడ్వాన్స్ క్నాలజీ సెంటర్లను మంత్రులతో కలిసి పర్చువల్ గా ప్రారంభోత్సవాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ హైమావతి అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ జీవితంలో ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలి. లక్ష్యం కోసం ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలి.వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మారుతున్న కాలంలో సాంకేతిక నైపుణ్యాన్ని అలవోర్చుకోవాలి. ప్రభుత్వం విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను బహిర్గతం చేసే వారికి ఉపాధి అవకాశాలు అందించడం కోసం అధునాతన సాంకేతిక కేంద్రాలను ఏర్పాటుచేసి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. ఐటిఐ లో కొత్త కొత్త కోర్సులు చర్చి శిక్షణ పొందిన ప్రతి ఒక్క ఉపాధి అందించేలా రూపొందించడం జరుగుతుందని ఈ సువర్ణ అవకాశం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణతో తక్షణ ఉపాధితో పాటు పై చదువులు సైతం చేసుకోవచ్చనీ విద్యార్థులకు తెలిపారు. నూతన టెక్నాలజీ ద్వారా చెక్క పై బొమ్మలు వేసే విధానాన్ని పరిశీలించి చెక్కుతో విద్యార్థులు చేసిన పలు పరికరాలను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ వెంకటరమణ,తహసిల్దార్ సుజాత,టీజీఐఐసి,మార్కెటింగ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# దుర్గామాత మండపం వద్ద అన్న ప్రసాద వితరణ



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

నంగునూరు మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద శనివారం అన్న ప్రసాద వితరణ చేశారు, రాజగోపాల్ పేట ఎస్ఐ టి వివేక్ దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



## సామూహిక కుంకుమార్చనలు....

**మద్దూరు/మేజర్ న్యూస్....**

మద్దూరు మండల కేంద్రంలో రామాలయం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపంలో అర్చకుడు పానుగంటి తిరుపతయ్య వైదిక నిర్వహణలో శనివారం మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించారు. సాయంత్రం మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న సద్దుల బతుకమ్మ పండుగ..

**దుబ్బాక మేజర్ న్యూస్:**

ఈ నెల 29 సోమవారం రోజున సద్దుల బతుకమ్మ పెద్ద బతుకమ్మ పండుగ జరుపుకోవాలని దుబ్బాక మున్సిపాలిటీలో ని వివిధ కుల సంఘాలు అధ్యర్యంలో నిర్ణయించడం జరిగిందన్నారు. పెద్దల అమావాస్య నుండి 29వ తేదీ సోమవారం అష్టమి తో బతుకమ్మ పండుగ పూర్తి కావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత ఆడపడుచులు అందరు పెద్ద ఎత్తున పాల్గొని ఆ దుర్గాదేవి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో శనివారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే తీరొక్క పువ్వులు తెచ్చి పోటీపడి పెద్ద పెద్ద బతుకమ్మలను పేర్చారు. ఈసారి బతుకమ్మకు తంగేడు,గునుగు పువ్వు కొరత ఉండడంతో ఎక్కువ శాతం బంతి పువ్వుల మీదనే ఆధారపడ్డారు.నంగునూరు మండలంలోని అన్ని గ్రామాల్లో 9వ రోజు సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకుంటే రాజగోపాల్ పేట గ్రామంలో మాత్రం ఏడవ రోజు సద్దుల బతుకమ్మ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. మహిళలు పట్టు వస్త్రాలు ధరించి ప్రధాన వీధుల్లో ఆట పాటలతో మునిగిపోయారు. గ్రామంలో ఎక్కడ ఎటు చూసినా బతుకమ్మ పాటలతో మార్మోగించారు. బతుకమ్మ ఆటలు అనంతరం పెద్ద చెరువు వద్ద బతుకమ్మలతో ర్యాలీగా వెళ్లి నిమజ్జనం చేశారు. సద్దుల బతుకమ్మకు పండుగకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా స్థానిక నాయకుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు రంగురాజు గౌడ్, కమాల్ షరీఫ్,పరమాండ్ల మల్లేశం, మహేష్,మహిళా సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



# సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్స్ అధ్యక్షులను అభినందించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...



**దుబ్బాక/అక్బర్పేట భూంపల్లి మేజర్ న్యూస్:**

శనివారం రోజున ఉదయం నూతనంగా ఎన్నికైనటువంటి సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్స్ అధ్యక్షులు వంగరి నాగరాజు జిల్లా కోశాధికారి జూలూరి నాగభూషణం అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షులు నారాయణరెడ్డి దుబ్బాక మండల అధ్యక్షులు మంద లక్ష్మారెడ్డి డీలర్లను ఎస్సి ఎస్టీ చైర్మన్ వెంకటయ్య శాలువాతో సన్మానించి అభినందించారు.వారితోపాటు డీలర్లు కుమారస్వామి నర్సింలు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే ను కలిసిన రేషన్ డీలర్లు



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ని కలిసిన రేషన్ డీలర్ల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్ల సంఘం నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షులు వంగరీ నాగరాజు డీలర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు గత 6 నెలలలు గా పెండింగ్ లో ఉన్న కమిషన్ డబ్బులు బతుకమ్మ దసరా పండుగ వరకు వచ్చేల ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన డీలర్లు కి 5000/- కనీస గౌరవ వేతనం క్వింటాల్ కి 300/- కమిషన్ విడుదల చేయడం పలు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా కోశాధికారీ జూలూరి నాగభూషణం జిల్లా కార్యవర్గం నియోజకవర్గం లోని మండల అధ్యక్షులు దుబ్బాక మండలం అధ్యక్షులు లక్ష్మ రెడ్డి అక్బర్ భూంపల్లి మండల నారాయణ రెడ్డి మిర్ దొడ్డి మండల అధ్యక్షులు అలిమెల్లి నరేష్ డీలర్లు నాగేష్ కుమార్ నర్సింలు వినయ్ తదితరులు పాల్గోన్నారు. అనంతరం డీలర్ల నూతన అధ్యక్షున్ని సన్మానించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

# పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ...

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు బతుకమ్మ దసరా పండుగ కానుకగా శనివారం నూతన వస్త్రాలను పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్ ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో ప్రధాన భూమిక పోషిస్తున్న కార్మికులకు మనం గౌరవించుకోవాలని అన్నారు. ప్రతి కార్మికుడు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసం నవీన్ కందూరి ఐలయ్య కృష్ణారెడ్డి మంగోల్ రవి పాల నరసింహులు నారాయణ పాండు పంచాయతీ సెక్రెటరీ స్వప్న రెడ్డి పాల్గొన్నారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా కోశాధికారీ జూలూరి నాగభూషణం జిల్లా కార్యవర్గం నియోజకవర్గం లోని మండల అధ్యక్షులు దుబ్బాక మండలం అధ్యక్షులు లక్ష్మ రెడ్డి అక్బర్ భూంపల్లి మండల నారాయణ రెడ్డి మిర్ దొడ్డి మండల అధ్యక్షులు అలిమెల్లి నరేష్ డీలర్లు నాగేష్ కుమార్ నర్సింలు వినయ్ తదితరులు పాల్గోన్నారు. అనంతరం డీలర్ల నూతన అధ్యక్షున్ని సన్మానించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

# చీఫ్ జస్టిస్ ను అవమానపరిచిన న్యాయవాదులకు శిక్షలు ఉండవా

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...





**దుబ్బాక మేజర్ న్యూస్:**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దళితుడైన జస్టిస్ గవాయిని శునకం అంటూ అవమానపర్చిన న్యాయవాదులకు శిక్ష లు తప్పవని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సిద్దిపేట ఎస్సీ ఎస్టీ న్యాయవాదులు బార్ అసోసియేషన్ ప్రతినిధులు,దళిత సంఘాల తో సమావేశమై చిఫ్ జస్టిస్ ను అవమాన పర్చిన సంఘటన పై బహిరంగ విచారణ జరిపారు.ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ 78 ఏళ్ల స్వాతంత్ర్య పాలనలో ఆధునిక యుగంలో దళితులను అది ఒక చిఫ్ జస్టిస్ ను అవమానపర్చడం క్షమించారానిదని అందోళన వ్యక్తం చేశారు.చిఫ్ జస్టిస్ ను అవమానపర్చిన ఇద్దరు న్యాయ వాదులకు శిక్ష పడే వరకు ఎస్సీ ఎస్టీ కమిషన్ చర్యలు చెపడుతందన్నారు.జాతీయ ఎస్సీ కమిషన్ తో పాటు రాష్ట్ర బార్ కౌన్సిల్ కు పిర్యాదు చెస్తామన్నారు.చట్ట ప్రకారం శిక్షలు వేయాల్సిందేనన్నారు.తెలియక తప్పు చెస్తే క్షమించవచ్చు కాని ఉద్దేశపూర్వకంగా తప్పు చేసే వారిని క్షమించవద్దన్నారు. చట్టం ఎవరికి చుట్టం కాదన్నారు.చిఫ్ జస్టిస్ ను అవమార్చిన రోజు ప్రజాస్వామ్యానికి చీకటి రోజన్నారు.సైకో న్యాయవాదుల చర్యలను ప్రజాస్వామ్య వాదులు ఖండించాలన్నారు.కులాంతర వివాహాలు చెసుకుంటె హత్యలు చేస్తున్నారన్నారు.బాధితుల కు న్యాయం జరిగే వరకు కమిషన్ అండగా వుంటుదన్నారు.సీనియర్ న్యాయవాది ఎ.బాబు రావు మాట్లాడుతూ చిఫ్ జస్టిస్ ను అవమానర్చిన వారికి కఠిన శిక్షలు పడే విధంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చర్యలు చెపట్టాలన్నారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ న్యాయం వైపు నిలబడాల్సిన న్యాయ వాదు లే కుల దురంహంకారంతో జస్టిస్ ను అవమానపర్చడం సిగ్గు చేటన్నారు.అరెస్ట్ అయి బెయిల్ పై విడుదలైన నిందిత న్యాయవాదులు సంబరాలు చేసుకొవడం వారికి మద్దతు పలికిన న్యాయవాదులు సిగ్గుతో తలదించుకొవాలన్నారు. దళితులు ఉన్నత పదవులను చెపట్టాడాన్ని జిర్ణించుకొకపొవడం తగదన్నారు.దళితుల పై దాడులను సహించమన్నారు.చిఫ్ జస్టిస్ ను అవమానపర్చి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బకొట్టిన వారి పై తగిన విధంగా బుద్ది చెపుతామని న్యాయ వాది రవిబాబు అన్నారు.సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సి.హెచ్ జనార్ధన్ రెడ్డి తాడికొండ రమేష్ లు మాట్లాడుతూ జస్టిస్ ను అవమానపర్చడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు.దళిత న్యాయవాదులకు మరోసారి క్షమాపణలు చెపుతున్నామన్నారు.ఈ సమావేశంలో న్యాయ వాదులు సాయిబాబా యాదగిరి భూపతి సామాజిక కార్యకర్త లు పొచబోయిన శ్రీ హారి యాదవ్ శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ సమక్షంలో భాజపా లో చేరిన పలువురు

**మేజర్ న్యూస్,నంగునూరు:-**



కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమక్షంలో కరీంనగర్ లో నంగునూరు గ్రామానికి చెందిన కోల శ్రీకాంత్ గౌడ్ శనివారం తన అనుచరులతో కలిసి బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలబడబోతుందున్నారు. యువత బీజేపీ వైపు చూస్తుందని అని అన్నారు.పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ,బీజేపీని అధికారంలోకి తీసుకురావటం కోసం అహర్నిశలు శ్రమిస్తామని అన్నారు, తెలంగాణ ఉద్యమ పురిటిగడ్డ సిద్దిపేట నుండే నాంది పలకలాని, అందుకోసం సిద్దిపేట నియోజకవర్గంలో కాషాయ జెండా రెపరెపలాడలని సిద్దిపేట నుండే మార్పు మొదలు కావాలని అందుకోసం తమవంతుగా పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేస్తామని తెలిపారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

నంగునూరు మండల కేంద్రంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శనివారం నంగునూరు మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, వారు ఈసందర్భంగా మాట్లాడుతూస్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు, ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల శాఖ అధ్యక్షులు సంగు పురేందర్, నంగునూరు గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, నాయకులు రచ్చ సిద్ధు, దాసరి రవి, దాసరి రామలింగం, సాధుల నరేందర్, రవి, శ్రీధర్,అరగొండ రాజు, శశి ,భాను, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు శనివారం మహంకాళి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న టీ వై ఆర్ ఫౌండేషన్ చైర్మన్ టి రాజు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంత మంచి జరుగుతుందని అతి పురాతనమైన ఆలయం శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం దాతల సహకారంతో నిత్య నూతనంగా విరాజిల్లుతుందని, అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటూ అతిపెద్ద దేవాలయంగా అవతరిస్తుందని ఇంకా ఆలయం నిర్మాణ దశలో ఉందని దాతల సహకారం అవసరమని, పురోహితులు చాడ నంద బాల శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షులు కాల్వ శ్రీధర్ నేతృత్వంలో, శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తూ, దాతల సహకారంతో మహా అన్నప్రసాదం అందజేయడం జరుగుతుందని, అమ్మవారిని ప్రతి ఒక్కరు దర్శించుకుని వారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు, ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గుండు లక్ష్మణ్,తాజా మాజీ కౌన్సిలర్స్ ఉప్పల మెట్టయ్య, బాలేష్, నాచారం దేవస్థానం వాసవి నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు కొమురవెల్లి శంకరయ్య, పద్మశాలి సంఘం యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, నాయకులు చెప్యాల వెంకట్ రెడ్డి, శివ సాగర్,గుజ్జ వెంకటేశం,నరేష్, మధు,భక్తులు తదితరులు పాల్గొన్నారు



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్ మేజర్ న్యూస్:**

మండలం లోనిపాములపర్తి గ్రామనికి చెందిన ఉప్పరి గంగవ్వ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల్ బి ఆర్ ఎస్ బి సి సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ శు క్రవారం రోజు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు మేకల డేవిడ్, ఉప్పరి యాదగిరి, ఉప్పరి కరుణాకర్, ఉప్పరి ఉపేంద్ర, నారని ఎల్లం, కృష్ణ, తదితరులు ఉన్నారు

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి..



**పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్**

భూమికోసం భుక్తి కోసం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేటలో ఆసూరి విజయలక్ష్మి శేషాచారి దంపతుల జ్ఞాపకార్థం కుమారులు రామచంద్ర చారి వేణుగోపాల్ చారి మురళి పంతులు లు. ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి లోని మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన చాకలి ఐలమ్మ పోరాటం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమ కారులందరినీ గౌరవించడంతోపాటు సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు.. రజకులు తమ వృత్తి తో పాటు చదువులో సైతం రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.. ప్రభుత్వం రజకుల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధుసూదన్.. సురేందర్ రెడ్డి నారాయణ గౌడ్ దాచ సంగమేశ్వర్. అలుగుల సత్యనారాయణ.. సుభాష్ గౌడ్. రాములు రాజు. రజక సంఘం బాధ్యులు ప్రభు కిష్టయ్య నారాయణ దశరథ్ రాములు.. ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో నాయకులు రజక సంఘం బాధ్యులు పాల్గొన్నారు..

# తూప్రాన్ లో లక్ష కుంకుమార్చన పూజ

**తూప్రాన్: మేజర్ న్యూస్**

తూప్రాన్ పట్టణంలోని మహంకాళి దేవాలయం ఆవరణంలో దేవీ నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారికి ఇష్టమైన లక్ష కుంకుమార్చన కార్యక్రమంలో సుమారు 300 మంది మహిళా భక్తులు ఆర్యవైశ్య సంఘ భవనంలో పూజారి ఉదయ కుమార్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు, అమ్మవారికి తమ మొక్కలు చెల్లించుకొని కోరిన కోరికలు తీర్చే తూప్రాన్ మహంకాళి అమ్మవారిని దర్శించుకొని మహిళా భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు,



# అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా



## మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

విద్యా విధానం బాగుంటేనే ప్రగతి బాగుంటుందని, విద్యా సౌకర్యం అందుబాటులో ఉంటే పేద విద్యార్థులందరికీ ఎంతో మేలు జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రమైన కౌడిపల్లి లోని తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కౌడిపల్లి మండలానికి డిగ్రీ కాలేజీ లేనందున పరిసర గ్రామాల విద్యార్థులకు మేలు జరుగుతుందని గత ముఖ్యమంత్రి కేసీఆర్ తో చర్చించి కౌడిపల్లికి 2023 సంవత్సరంలో డిగ్రీ కాలేజీని మంజూరు చేయించడం జరిగిందన్నారు. తాత్కాలికంగా ప్రభుత్వ కళాశాలలో దాన్ని కొనసాగించగా గదుల సౌకర్యాలు లేక నర్సాపూర్ మండలం చింతకుంటకు తరలి వెళ్లిపోయిందని దీంతో కౌడిపల్లి మండల పరిసరాల విద్యార్థులకు ఎంతో ఇబ్బంది కలగడంతో తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి కౌడిపల్లి కి డిగ్రీ కాలేజీని రప్పించడం జరిగిందన్నారు. భవన సౌకర్యాలు లేకపోవడంతో తన సొంత భవనాన్ని రెండు సంవత్సరాలు ఉచితంగా కాలేజీకి ఇవ్వడం జరిగిందని అన్నారు. విద్యా విధానం బాగుంటేనే ఆ ప్రాంతం బాగుపడుతుందని అదే ఉద్దేశంతో డిగ్రీ కాలేజీని రప్పించడం జరిగిందన్నారు. దసరా పండగ తర్వాతప్రంభించడం జరుగుతుందన్నారు. అలాగే మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి చివరి దశకు చేరుకుందన్నారు. పనులు పూర్తికాగానే భారీ స్థాయిలో ప్రారంభోత్సవం ఉంటుందని అన్నారు. తనకు భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే అన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, నర్సాపూర్ చైర్మన్ రాజు యాదవ్, కౌడిపల్లి వైస్ చైర్మన్ చినుముల చిన్నంరెడ్డి, కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గ గౌడ్, జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాటూరి శాఖయ్య, నాయకులు పుండరీకం గౌడ్, రిటైర్డ్ ఎస్ఐ శెట్టయ్య, మోతిలాల్ గౌడ్ ,వెంకట్ గౌడ్, జగన్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# రాయలాపూర్ గ్రామానికి వీధి లైట్లు ను అందజేసిన మాజీ సర్పంచ్ శేకులు



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

బతుకమ్మ మరియు దసరా పండగల నేపథ్యంలో మండలంలోనీ రాయలాపూర్ గ్రామంలో వీధిలైట్లు లేక చీకటి కమ్ముకోవడంతో మాజీ సర్పంచ్ శేకులు గ్రామానికి వీధిలైట్లను సొంత డబ్బులతో శుక్రవారం గ్రామ కార్యదర్శి సలీం , గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శేకులు కు గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శేకులు మాట్లాడుతూ తాను సర్పంచిగా ఉన్న పదవీకాలంలో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేశానన్నారు. అలాగే నేడు పదవిలో లేకున్నా గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని వీధి దీపాలు లేక ముందస్తు పండగలను దృష్టిలో ఉంచుకొని వీధిలైట్లను అందజేయడం జరిగిందన్నారు. గ్రామానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్ కుమార్, రాజేశ్వరరావు, సత్య గౌడ్, కుర్మ పోచయ్య, శ్రీనివాస్, నర్సింలు, ప్రభాకర్, మహిపాల్, శ్రీశైలం, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**తూప్రాన్: మేజర్ న్యూస్**



తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు, ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, హాజరై పూలమాలవేసి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, మాట్లాడుతూ "చాకలి ఐలమ్మ తెలంగాణ కోసం ఎంతో పోరాటం చేసిన వీరనారి. ఆమె త్యాగాలను, పోరాట స్ఫూర్తిని చేసిన సేవలను కొనియాడారు,కార్యక్రమంలో నాచగిరి ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్తా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు భూమన్న జానకిరామ్ గౌడ్, నాగరాజు గౌడ్, ఉపేందర్, శ్రీశైలం, పోతరాజు, నాగరాజు, మహేష్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట లో కుంకుమార్చన కార్యక్రమం

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో శ్రీ దుర్గా మాత అమ్మవారు ఐదవ రోజులో భాగంగా మహాలక్ష్మి దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పంచమి శుక్రవారం పర్వదినాన ఉత్సవ కమిటీ దాతల సహకారంతో గ్రామంలోని మహిళ ముత్తైదువులకు కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దాతల సహకారంతో ముత్తైదు మహిళలకు కుంకుమార్చన కార్యక్రమం చేపడతామన్నారు. అనంతరం మాజీ జెడ్పిటిసి పంజా విజయకుమార్ సహకారంతో వారి అమ్మానాన్నల పేరిట అన్నదానం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు చలమేటి నాగరాజు, తమ్మలి రమేష్, తిరుమల గౌడ్,సదాశివలింగం,రాములు గౌడ్,వినయ్ గౌడ్, నాయిని లక్ష్మణ్,వెంకటేశం, వెంకటరెడ్డి, మహేష్,రంజిత్ గౌడ్, ప్రభాకర్,కరుణాకర్, శివ, జాలపోచయ్య,జిపి స్వామి, మావురం రాజు, చంద్రకాంత్ గౌడ్,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తా..

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు..





**రామాయంపేట మేజర్ న్యూస్**

మెదక్ నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడు కృషి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం రామాయంపేటలో నూతనంగా 1కోటి 20 లక్షలతో ఏర్పాటుచేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం ఎల్లప్పుడు అభివృద్ధిలో ముందు ఉంచుతానని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఇందులో భాగంగా రామయంపేట పట్టణ, మండల ప్రజలకు ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తున్నానని అన్నారు. గత పాలకులు ఎప్పుడూ కూడా రామాయంపేట అభివృద్ధి గురించి పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. బతుకమ్మ పండుగ వస్తే కేవలం తూతూ మంత్రంగా రెండు మూడు లైట్లు మాత్రమే వేసేవారని కానీ తాము పండగ కాకుండా ఎప్పుడు రాత్రిపూట చీకటి కనిపించకుండా అద్భుతంగా వీధి దీపాలు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే ఎంతో అద్భుతమైన పాలన అందిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా మెదక్ నియోజకవర్గంలో పాటు రామాయంపేట పట్టణ మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రామాయంపేటకు వచ్చిన మైనంపల్లి రోహిత్ రావుకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిటిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతారావు. సరాప్ యాదగిరి. మాజీ కౌన్సిలర్లు దేమే యాదగిరి. సుందర్ సింగ్. రమేష్ రెడ్డి. కంభంపాటి విప్లవ కుమార్. నాగులు. డాకి స్వామి. చిలుక గంగాధర్. అల్లాడి వెంకటి. చింతల స్వామి. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..



**రామయంపేట మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని ఇచ్చిన మాట హామీ ప్రకారం జీవో విడుదల చేయడంతో నిజాంపేట మండల కేంద్రంలో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి బాణసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో విడుదల చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు,లకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోమ్మట బాబు, యూత్ అధ్యక్షులు రామచందర్ నాయక్, లింగం గౌడ్,వై వెంకటేశం, బొమ్మెన మల్లేశం, సామల మహేష్, సుధాకర్, గరుగుల శ్రీనివాస్, లీడర్ ఎల్లం,మెట్టు వెంకట్, శ్రీనివాస్ నాయక్, సులేమాన్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేటమండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో ఆదివారం రోజున అరుణోదయ సంస్కృతిక కళాకారుల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైనటువంటి బతుకమ్మ పండుగ సందర్భంగా బహుజనుల బతుకమ్మ కార్యక్రమం చేపడుతున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శనివారం మండల కేంద్రంలో కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోనాల స్వామి, సూరంపల్లి మహేందర్, మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా నిజాంపేట మండలం కల్వకుంటలో బహుజన బతుకమ్మ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అరుణోదయ సంస్కృతిక అధ్యక్షురాలు విమలక్క హాజరవుతున్నారని ఈ కార్యక్రమాన్ని చుట్టుముట్టు గ్రామాల మహిళలు ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు గడ్డం మహేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు మురళి, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, కొమ్మట సుధాకర్,బాబు, లింగం, బ్యాగరి చంద్రం, జీడి నాగరాజు గౌడ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్షికోత్సవం సందర్భంగా చండీ హెూమం

**రామాయంపేట మేజర్ న్యూస్**

ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దేవిశరన్నవరాత్రులను పురస్కరించుకొని దుర్గా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపం వద్ద 16వ వార్షికోత్సవం సందర్భంగా మహా చండి హెూమం కార్యక్రమాన్ని విశ్వేశ్వర శర్మ నిర్వహించారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో దుర్గామాత మండపం వద్ద చండి హెూమం కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.. వర్షాలు సమృద్ధి కృషి రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మహా చండి హెూమం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పంచభూతాలకు సమాన శక్తులు ఇచ్చే మహా చండి హెూమం కాల్చడం గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు దేశెట్టి సిద్ధరాములు, దేశెట్టిలింగం, దొంతరతమైన దుర్గయ్య , గుమ్మల భీమయ్య, మెట్టు లింగం,కోమ్మటి రాములు, మైసయ్య, స్వామి,కిషన్, నర్సింహులు, చంద్రం ,నర్సింలు, స్వామి, దుర్గ భవాని యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## తూప్రాన్ ఘనంగా కొండ లక్ష్మణ్ బాబుజికి నివాళులు

**తూప్రాన్ : మేజర్ న్యూస్**



తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఆవరణంలోని కొండ లక్ష్మణ్ బాబూజీ కి చిత్రపటానికి పూలమాలేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాబూజీ స్వాతంత్ర సమరయోధుడు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది భూపతి రెడ్డి, ప్రశాంత్, యాదగిరి, వినోద్, మన్నే భాస్కర్, తదితరులు పాల్గొన్నారు,

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**జిన్నారం మేజర్ న్యూస్**

:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కమిషనర్ బి.కిషన్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు, మాజీ కౌన్సిలర్లు బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో అందమైన పూలతో బతుకమ్మలను తయారుచేసి మహిళలు బతుకమ్మ పాటలతో ఆడిపాడుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలు భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్వో నర్సింలు , వార్డు ఆఫీసర్లు ,బిల్ కలెక్టర్లు, ఉద్యోగులు ,మహిళలు పాల్గొన్నారు.

## సీతయ్య గుడిలో వైభవోపేతంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయం లో (సీతయ్య గుడి) అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ రాజరాజేశ్వర దుర్గామండలి ఆధ్వర్యంలో యువకులు అందరూ కలిసి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా దేవాలయంలో అమ్మవారికి అర్చకులు విశేష పూజలు అందిస్తున్నారు.. ప్రతిరోజు వివిధ కార్యక్రమాలతో పాటు భజనలు చేస్తున్నారు.. సిద్దిపేట రోడ్డులో ఉన్న సీతయ్య గుడి అతి ప్రాచీనమైన దేవాలయంగా ఇక్కడ ప్రసిద్ధి చెందింది.. అమ్మవారికి ప్రతిరోజు ఉదయం, రాత్రి పూట పూజా కార్యక్రమాలు చేస్తున్నారు.

# వర్షం మాటున...ఎర్రటి వ్యర్థాల విడుదల...

**బొంతపల్లి పరిశ్రమల ఇష్టారాజ్యం...**
**ఏకంగా పంట పొలాల్లోకి వ్యర్థాల విడుదల...**
**గుండెలు బాదుకుంటున్న రైతులు...**
**కుర్చీలకే పరిమితం అవుతున్న పీసీబీ అధికారులు..**
**నిత్యం వ్యర్థాలతో సతమతమవుతున్న గ్రామాలు..**
**ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి పరిశ్రమలపై ఆగ్రహం...**





గుమ్మడిదల మేజర్ న్యూస్

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు నల్లకుంట చెరువును పర్యావరణ వేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి శనివారం గ్రామస్తులతో కలిసి సందర్శించారు. నల్లకుంట చెరువు పూర్తిగా వ్యర్థ కాలుష్యంతో గులాబీ రంగులో మారిపోయింది. చెరువు కింది పచ్చటి పొలాలు కాస్త గులాబీ రంగుగా మారి రైతుల పంటలను సర్వనాశనం చేస్తూ,రైతులను పొట్టన పెట్టుకుంటున్న పరిశ్రమలు, ఈ సందర్భంగా పర్యావరణ వేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ... హెటిరో డ్రగ్స్ యూనిట్ 1 కారణంగా నల్లకుంట కాస్త చెరువు పూర్తిగా కాలుష్యానికి గులాబీ రంగులో మారి దర్శనమిస్తుంది. చర్యలు తీసుకోవాల్సిన పిసిబి అధికారులు మాత్రం కుర్చీలకే పరిమితం అవుతూ, అందిన కాడికి దండుకుంటున్నారు. దోమడుగు ప్రాంతం నిత్యం కాలుష్యంతో సహవాసం చేస్తున్న ప్రజలు, ఘాటైన వాసనలతో కళ్ళ మంటలు వ్యాపించి చిన్నారులకు చిన్ననాటి నుంచి కంటి సమస్యలు ఏర్పడుతున్నవి, గాలి కాలుష్యంతో శ్వాసకోశ సమస్యలు కాలుష్య కసారంగ మారిన చెరువులు కుంటలు, బోర్లు వేస్తే రంగు మారిన నీటి దర్శనం, ఇవన్నీ చూసి కూడా పీసీబీ అధికారులు నిద్రమత్తులో ఉంటూ ఆఫీసులకు పరిమితం అవుతున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ పట్టించుకోని పరిశ్రమలపై కోరాడ రులిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దోమడుగు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బొల్లారంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

జిన్నారం మేజర్ న్యూస్:



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కమిషనర్ బి.కిషన్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు, మాజీ కౌన్సిలర్లు బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో అందమైన పూలతో బతుకమ్మలను తయారుచేసి మహిళలు బతుకమ్మ పాటలతో ఆడిపాడుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలు భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్వో నర్సింలు , వార్డు ఆఫీసర్లు ,బిల్ కలెక్టర్లు, ఉద్యోగులు ,మహిళలు పాల్గొన్నారు.

# ఫోర్జరీ కేసులో రెండు సంవత్సరాల జైలు శిక్ష

## మున్సిఫ్ కోర్ట్ న్యాయమూర్తి అసదుల్లా షరీఫ్

అందోల్ మేజర్ న్యూస్ :

దొంగ సంతకాలతో( ఫోర్జరీ ) చేసినందుకు రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, 1000 రూపాయల జరిమానా విధిస్తూ జోగిపేట మున్సిఫ్ కోర్ట్ న్యాయమూర్తి అసదుల్లా షరీఫ్ శనివారం తీర్పునిచ్చారు. 2008 లో పుష్పవతి పేరు పై ఉన్న భూమిని, అన్న కూతురు సులోచన,రాణి, సుమిత్ర, అల్లుడు పెంటయ్య లు కలసి అత్త అయిన పుష్ప వతి భూమిని రాణి అనే అమ్మాయిని పుష్పవతిగా వక్రీకరించి, అట్టి భూమిని సులోచన పేరు పై చేసినందుకు, ఇందులో సాక్షాలుగా ఉన్న పెంటయ్య, సులోచనలపై గతంలో కేసు నమోదు చేశారు. దీంతో వాదనలు జరిగిన అనంతరం నేడు జోగిపేట మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి రెండేళ్ల జైలు శిక్ష, 1000 జరిమానా విదుస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో పిపి స్వాతి వాదనలు జరిపించినట్లు జోగిపేట ఎస్ఐ పాండుగౌడ్ తెలిపారు.

# పోలీసుల తనిఖీలు గంజాయి పట్టివేత

## అక్రమంగా పండిస్తున్న పచ్చి గంజాయి మొక్కలు స్వాధీనం

## క్లూస్ టీం విచారణ నిందితుడికి రిమాండ్

జిన్నారం మేజర్ న్యూస్:

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పారిశ్రామికవాడలో వాహన తనిఖీలు చేపట్టగా అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీలు నిర్వహించి గంజాయి స్వాధీనం చేసుకున్నారు.. ఈ మేరకు సిఐ ఎం.రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పారిశ్రామిక వాడలోని జ్యోతి నగర్ లో నివసించే ఒడిశా రాష్ట్రం పూరి జిల్లాకు చెందిన పబ్లిక్ రే బారమల్ అనే నిందితుడు అక్రమంగా ఎండు గంజాయిని రవాణా చేస్తున్నాడు అన్న అనుమానంతో పోలీసులు తనిఖీలు నిర్వహించి అదుపులోకి తీసుకునీ విచారించారు.నిందితుడిని విచారించగా అసలు విషయం బయటపడింది. నిందితుడికి గంజాయి తాగే అలవాటు ఉంది.జ్యోతి నగర్ లో నివసించే స్థలంలో తన గది పక్కనే ఉన్న బహిరంగ ప్రదేశంలో విత్తనాలను విసిరేసేవాడు. అవి పెరిగి మొక్కలుగా మారాయి. ఆపై వాటిని కోసి అవసరమైన వ్యక్తులకు అక్రమంగా డబ్బులు సంపాదించడం కోసం విక్రయాలు చేసేవాడు. దీంతో నిందితుడి పై అనుమానంతో తనిఖీలు నిర్వహించగా అతని వద్ద 90 గ్రాముల ఎండు గంజాయి తో పాటు 19 పచ్చి గంజాయి మొక్కలు ఒక పల్సర్ బైక్ సెల్ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ వ్యవహారంపై క్లూస్ టీం సభ్యులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. నిందితుడి పై గతంలోనే పలు కేసులలో శిక్ష అనుభవించినట్లు పోలీసులు గుర్తించారు. తాజా ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై కృష్ణారెడ్డి, క్లూస్ టీం సభ్యులు చిట్టిబాబు, నరేష్ , పోలీస్ శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది మహేందర్, రవి పాల్గొన్నారు.

